పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం


తాళ్లూరు: జగనన్న వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి


తర్లుపాడు: వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


ఎమ్మెల్యే అన్నాకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్


దర్శి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి


గిద్దలూరు: అంబవరంలో..


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న అధికారులు


కొనకనమిట్ల: గనివానిపాడులో..


కంభం: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ


ముండ్లమూరు: కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- జగనన్న ఆరోగ్య సురక్షకు అనూహ్య స్పందన
- ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరు

బేస్తవారిపేట: పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన జగనన్న సురక్ష మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉన్నత ఆశయంతో దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్ష పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి గడపకు వైద్య సిబ్బంది వెళ్లి ఆరోగ్య వివరాలు తీసుకోవడం, వారికి ఎవైన ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లడం, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ప్రజలకు అవసరమైన మందులు ఉచితంగా అందించడంతో పాటు సీనియర్ డాక్టర్లకు సిఫారసు చేస్తారని చెప్పారు. ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు పంపిణీ చేసే మందుల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి అన్నారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని వాగుమడుగు గ్రామంలో ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యులు ఎస్పీ బాలయ్య, నరేంద్రకుమార్, పృథ్విరాజ్‌లు ప్రజలకు వైద్య సేవలు అందించారు. తహసీల్దార్ ఎస్‌కే షాజిదా, సీడీపీఓ సుధామారుతి, గనివానిపాడు సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, వీఆర్‌ఓ లక్ష్మీరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు బాలయ్య పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి పి.పద్మజ అన్నారు. పొదిలి మండలం మల్లవరంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, ఈఓఆర్డీ కృష్ణ, వ్యవసాయాధికారి ఎస్‌కే జైన్‌లాబ్దిన్, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, డాక్టర్లు ఆనంద్‌బాబు, సుగుణకుమార్, కేవీ శ్రీనివాస్, కార్యదర్శులు గోపిరాజు, శేషగిరి, హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు జరుగుతుందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబవరంలో ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీఓ హేమలత, కెఎస్‌పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి నాయబ్ రసూల్, సంజీవరాయుడుపేట వైద్యాధికారి సుమయా, సర్పంచి కృపమ్మ, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

తాళ్లూరు (ముండ్లమూరు): రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేసిందని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మాధవరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచటం గర్వించ దగిన విషయమన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 1 కోటి కేటాయించి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన మేర మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి షేక్ ఖాదర్ మస్తాన్‌బీ ఎమ్మెల్యేకి వివరించారు. అనంతరం వైద్యులు శ్రీనివాసులు ఎమ్మెల్యేకి వైద్య పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిశెట్టి రవీంద్ర, చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాష, ఐ. వెంకటేశ్వర రెడ్డి, నాగార్జున రెడ్డి, టీవీ సుబ్బా రెడ్డి, యాడిక శ్రీనివాస రెడ్డి, యాడిక యలమందా రెడ్డి, కరిముల్లా, నుసుం సుబ్బా రెడ్డి, టి. వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎంఈఓ సుబ్బయ్య, వైద్యాధికారులు షేక్ ఖాదర్ మస్తాన్‌బి, బి. రత్నం, వైద్యులు రాజేష యాదవ్, అరుణకుమారి, లీలా మెలాడ్ పాల్గొన్నారు.

45 రోజుల పాటు వైద్య సేవలు

దర్శి: బొట్లపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్ట్‌లు, మందుల విభాగాలు పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 45 రోజుల పాటు ఈ సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. డీడీఓ కిరణ్మయి, వైద్యులు సక్రూనాయక్, సుమన్, ప్రవీణ్‌కుమార్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎంపీఎస్ లోకేశ్వరరావు, డీటీ రవిశంకర్, ఈఓఆర్డీ శోభన్‌బాబు, ఎంపీపీ సుధా అచ్చయ్య, నేతలు వెన్నపూస వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, షకీలా అమీన్ బాషా, బత్తినేని వెంకటేశ్వర్లు, కట్టెకోట హరీష్, భోగిరెడ్డి సుబ్బారెడ్డి, పాపిరెడ్డి, అంజిరెడ్డి, యలమందారెడ్డి ,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: జగనన్న సురక్ష కార్యక్రమం 3వ తేదీ నుంచి ఆయా సచివాలయాల్లో జరుగుతుందని ఎంపీడీఓ బి. శంకరరావు తెలిపారు. అధికారులు షెడ్యూలు ప్రకారం పర్యవేక్షిస్తారని చెప్పారు.

దొనకొండ: మండలంలో 3వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యం.సువర్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు శనివారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి యం.సునీత, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: వేములబండలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పరీక్షలు చేసి అవసరమైన మేర మందులు ఉచితంగా అందిస్తామన్నారు. జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మరెడ్డి, ఎంపీడీఓ హనుమంతరావు, వైద్యాధికారులు మధుశంకర్, జ్యోతి, రిమ్స్ డాక్టర్లు శ్రీదేవి, వెన్నెల, ఈఓఆర్డి శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కంభం: ప్రజలందరినీ ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. శనివారం స్థానిక కందులాపురం-1 సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించారు. వైద్యశిబిరాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ భగీరథి పరిశీలించారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సయ్యద్ సలీం, కొత్తపల్లి శ్రీను, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తర్లుపాడు: 70 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే గడిచిన నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్ పాలనలో 16 కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు ఆయన పాలనాదక్షితకు నిదర్శనమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షలో సబ్ కలెక్టర్ సేదు మాధవన్‌తో కలిసి మండలంలోని తాడివారిపల్లి జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా పెను మార్పులు వచ్చాయన్నారు. 14 రకాల డయాగ్నస్టిక్స్ సేవలు, 172 రకాల మందులు రోగులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా ఇంటింటికీ వైద్యం అందించే ఆలోచన దేశంలో మొట్టమొదటిసారిగా ఏపీలో మాత్రమే సీఎం నాంది పలికారన్నారు. ఇంటికే వచ్చి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్యం అందించటం గొప్ప మార్పని కొనియాడారు. తొలుత సర్పంచ్ జాన్‌రత్నం, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కె.సత్యనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వైస్ ఎంపీపీలు కె.సుజాత, చెన్నకేశవులు, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి, సర్పంచ్ రామిరెడ్డి, అంజయ్య, నాయకులు కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, జనార్దన్‌రెడ్డి, జి.రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, చిన్నపోలు, రత్తయ్య పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి: ఎమ్మెల్యే కేపీ


ఎమ్మెల్యే కేపీకి బొకే అందజేస్తున్న తహసీల్దార్ పర్వీన్

మార్కాపురం: ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మార్కాపురం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ పర్వీన్‌ను కోరారు. పర్వీన్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి సన్మానించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమెకు ఎమ్మెల్యే కేపీ సూచించారు.

అంగన్‌వాడీలతో లబ్ధిదారులకు రెట్టింపు సేవలు

పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అంగన్‌వాడీలతో లబ్ధిదారులకు రెట్టింపు సేవలు అందుబాటులోకి వచ్చాయని సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి చెప్పారు. పొదిలి సెక్టార్-2 పరిధి ఓబులక్కపల్లిలో శనివారం జరిగిన పోషణ మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. అన్న ప్రాసన, అక్షరాభ్యాసంతో పాటు సంప్రదాయబద్ధంగా గర్భిణులకు సీమంతాలు జరిపి పోషకాహారాలు అందించారు. వెంకట లక్ష్మి, నాగరాజు దంపతులు అందజేసిన చీరలు గర్భిణులకు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో వెంకట సుబ్బారెడ్డి, సుష్మిత, వెంకట్, లక్ష్మిలను సన్మానించారు. జిల్లా కోఆర్డినేటర్ వెంకట్, నరసమ్మ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

దర్శి: వాహనదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని సీఐ జె. రామకోటయ్య సూచించారు. నోయాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా అద్దంకి రోడ్డులో వాహనాలు తనిఖీ చేసి వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఏఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

కొనకనమిట్ల: వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు ఈ-పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని మునగపాడు, వెలిగండ్ల గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన పలు రకాల పంటలను ఆయన పరిశీలించారు. రికార్డుల్లో పంట నమోదును పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంటకు జియో కో ఆర్డినేట్ల వివరాలతో ఫొటోలు తీసుకొని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తాము సాగు చేసిన పంట వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో సాధారణ విస్తీర్ణం 18667 ఎకరాలు కాగా 3040 ఎకరాల్లో మాత్రమే పంట సాగు చేసారని స్థానిక ఏఓ ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు.

ఈ- క్రాప్ బుకింగ్ పరిశీలన

కురిచేడు: జిల్లాలో ఇప్పటి వరకు 222 వేల ఎకరాల్లో రైతులు సాగుచేశారని జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ- క్రాప్ బుకింగ్‌ను శనివారం పరిశీలించారు. ఏఓ పి. మధుబాబు, తహసీల్దార్ యం. జ్వాలా నరసింహం తదితర అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి

బేస్తవారిపేట: నిత్యావసరాలు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో పౌర సరఫరాలశాఖ వినియోగదారుల మండల విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎండీయూ ఆపరేటర్స్ ఇంటింటికీ వెళ్లి రేషన్ సక్రమంగా పంపిణీ చేసేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ పార్వతి, మండల విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు ఘన సన్మానం


మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న కమిటీ నాయకులు

యర్రగొండపాలెం: నూతనంగా ఎన్నికైన స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారిశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సూరె వెంకట ప్రసాద్, గుర్రం కృష్ణమూర్తిలను మంత్రి శాలువాలు కప్పి అభినందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, అమ్మవారిశాల కమిటీ నాయకులు గోళ్ల వెంకటకృష్ణారావు, గ్రంథే రమణారావు, సూరె శ్రీనివాసులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

గిద్దలూరు రూరల్: మిరప రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని స్థానిక ఉద్యానవనశాఖాధికారి విష్ణుప్రియ అన్నారు. మండలంలోని వెల్లుపల్లెలో శనివారం మిరప పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఆత్మ ఫార్మర్ ఓరియంటెడ్ పథకం ద్వారా వీఏఎం అనే జీవన ఎరువును ఒక్కో రైతుకు 5 కిలోల చొప్పున అందజేశారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోండి

కురిచేడు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు వినియోగించుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్‌వాడీలు శనివారం పౌష్టికాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ బి. శంకరరావు, ఎంఈఓ వస్రాం నాయక్, జెస్సికా గ్లోరీ పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ విజయవంతం

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించారని ఎంఈఓలు రాందాస్‌నాయక్, టి.శ్రీనివాసులు అన్నారు. స్కూల్ గేమ్స్‌కు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించిన ఎం.జాహ్నవీ ప్రియను శనివారం ఘనంగా సన్మానించారు.

పోలేపల్లిలో పశు వైద్య శిబిరం

దొనకొండ: మండలంలోని పోలేపల్లిలో రిలయన్స్ ఫౌండేషన్.. ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి కరిష్మా గేదెలకు పరీక్షలు చేశారు.

హక్కుల గురించి దళితులు తెలుసుకోవాలి

గిద్దలూరు రూరల్: దళితులు తమ హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏబీఎం పాలెంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు పౌరహక్కుల గురించి తమ సమస్యలు పరిష్కరించుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం దళితుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఎస్సీ,ఎస్టీ సభ్యుడు పెరిక జయరావు, కౌన్సిలర్ వినుకొండ మరియమ్మ, వీఆర్‌ఓ అంకయ్య, వెల్ఫేర్ సెక్రటరి రమణ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

మార్కాపురం టౌన్: విద్యార్థులకు వినియోగదారుల చట్టం, హక్కులు, న్యాయ పరిష్కారాలపై హెచ్‌ఎం ఎం.చంద్రశేఖర్‌రెడ్డి అవగాహన కల్పించారు. శనివారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 8,9, తరగతుల విద్యార్థులకు వినియోగదారుల చట్టం, హక్కులు, న్యాయంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమాఖ్య, విధులు, హక్కులపై తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులతో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్, ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సమీవుల్లాబాషా, కోటేశ్వరరావు, వెంకటరామిరెడ్డి, రజనీకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి


మాట్లాడుతున్న రాంభూపాల్‌రెడ్డి

కొమరోలు: విద్యార్థులు లక్ష్యాలను ఏర్పర్చుకుని దానికి అనుగుణంగా చదువుకోవాలని మార్గదర్శిని పర్యవేక్షణ అధికారి మార్కాపురం రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యా కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా 9 నుంచి 12వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను సమావేశ పరిచి కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మంచి, చెడుల బేధాలను గ్రహించాలని, విద్యార్థులు తప్పటడుగులు వేయకుండా గురువులు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు గర్రె చంద్రశేఖర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రోజ్ సులోచన, మార్గదర్శిని సభ్యులు ప్రతాప్‌రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

కౌన్సిలర్లు సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో ఉన్న వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత కౌన్సిలర్లకు ఉందని చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశం హాలులో అత్యవసర సమావేశం చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ అధ్యక్షతన జరిగింది. మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో గతంలో గుడ్‌విల్ ఆక్షన్ కింద చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్‌కు వేలం పాటలు నిర్వహిస్తే ప్రజల నుంచి స్పందన లేదని చైర్మన్ సభ దృష్టికి తెచ్చారు. సదరు నిర్మాణాలను ఏపీ ఈఎఫ్ ఐడీసీ సంస్థ ద్వారా అవసరమైన నిధులను బ్యాంకులోన్ ద్వారా సేకరించి వాటిద్వారా వచ్చే అద్దెలను నెలసరి కంతుల పద్ధతుల్లో చెల్లించే విధంగా కౌన్సిల్ తీర్మానించిందని పేర్కొన్నారు. షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణం పూర్తయితే నెలకు రూ.34.40 లక్షలు అద్దెల రూపంలో వస్తాయని, ఈ నగదును బ్యాంకులకు చెల్లిస్తామని, సప్లయి చానల్‌కు ఇరువైపులా కాంపౌండ్ వాల్‌ను నిర్మించి చెత్తా చెదారం వేయకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. కౌన్సిలర్లు వార్డుల్లో గుర్తించిన సమస్యలను చైర్మన్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించినప్పుడే మనల్ని ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేసినవారమవుతామన్నారు. సమావేశానికి ప్రతి కౌన్సిలర్ తప్పక హాజరు కావాలని, కౌన్సిల్‌లో ప్రతిపాదించిన అంశాలు పరిష్కారమవుతున్నాయో లేదో సరిచూసుకోవాలన్నారు. పట్టణంలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని పరిష్కరించాలని కౌన్సిలర్ శ్రీనివాసులు సభ దృష్టికి తెచ్చారు. వార్డుల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. కో ఆప్షన్ సభ్యురాలు వనజాక్షి మాట్లాడుతూ హిందూ శ్మశానవాటికకు కాంపౌండ్ వాల్‌ను నిర్మించాలని, 35 వార్డులో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంకచ్చమ్మ గుడికి దక్షిణం వైపున చెట్లు పెరిగి ప్రజలకు ఆటంకంగా మారాయని, వాటిని తొలగించాలని కోరారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు విద్యుత్‌శాఖాధికారులతో మాట్లాడితే ఎస్టిమేట్లు తయారు చేసి అందజేస్తే నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. వివిధ సమస్యలపై కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చారు.

ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలి

కొమరోలు: విద్యార్థులు ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందుగుల సుబ్బారెడ్డి కోరారు. స్థానిక ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం ఎయిడెడ్ పాఠశాలలో గురజాడ అప్పారావు, గుర్రం జాషువా జయంతిలను పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దేశభక్తి వారోత్సవాల్లో భాగంగా దేశనాయకుల చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేవీవీ కార్యదర్శి విశ్వరూపాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జేవీవీ మండల కార్యదర్శి ఈశ్వర్‌కుమార్, ఇంగ్లిష్ మీడియం ఇన్‌చార్జి రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం


వంట సిబ్బందితో మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక మోడల్‌పాఠశాల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ పాఠశాలలోని గ్రౌండ్ లెవల్ చేసేందుకు రూ. 5 లక్షలు మంజూరు చేసి పని పూర్తి చేయించినందుకు ఆమెకు సన్మానం చేశారు. వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. నాడు-నేడు, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్య వంటి పథకాలు పెట్టి అందరికీ విద్య అందుబాటులోకి తెచ్చారన్నారు. తాను బాధ్యతలు తీసుకున్న తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మోడల్ పాఠశాలలకు ఆడిటోరియం కావాలని విద్యార్థులు కోరగా మంజూరు చేస్తామన్నారు. ఎంఈఓలు రఘురామయ్య, రమాదేవి, ప్రిన్సిపాల్ హసీన పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి


సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ సుబ్బారెడ్డి

త్రిపురాంతకం: గ్రామీణాభివృద్ధికి అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలిసి పనిచేస్తే సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని కోట్ల సుబ్బారెడ్డి కోరారు. జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్ మాట్లాడుతూ మండల సమస్యలు తన దృష్టికి తెస్తే జిల్లాలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎంపీడీఓ సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి పథకాన్ని సక్రమంగా లబ్ధిదారులకందించాలన్నారు. డీఈ సుబ్బారెడ్డి, ఎంఈఓ టి.రాజశేఖర రెడ్డి, ఈఓ నీరజ, వైద్యాధికారి భాస్కరరెడ్డి, ఏఈలు వెంకట్రామయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య కమిటీ ఎంపిక

ముండ్లమూరు: మండల మహిళా సమాఖ్య నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వైఎస్సార్ కేపీ కార్యాలయంలో శనివారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. సంస్థ ఫైనాన్స్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధ్యక్షురాలిగా ఇస్తాల వెంకాయమ్మ, ఉపాధ్యక్షురాలిగా ఎస్. లక్ష్మి, కార్యదర్శిగా మేదరమెట్ల సీనావతి, సహాయకార్యదర్శిగా కాలువ ఎస్తేరమ్మ, కోశాధికారిగా కుంటా పేరమ్మలను ఎన్నుకున్నారు. దర్శి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ ఎం. వసుంధరాదేవి, జిల్లా డీపీఎం శ్రీనివాసప్రసాద్, ఏపీఎం హనుమంతరావు పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్కాపురం: పట్టణంలోని ఎస్టేట్ వద్ద ఉన్న ఓ కూల్ డ్రింక్ షాపులో శనివారం 10 విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిని అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. అక్రమంగా మద్యాన్ని ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. కాలేజీలు, పాఠశాలల వద్ద ఉన్న కిరాణాషాపుల్లో షాపు యజమానులు సిగరెట్‌లు, గుట్కా, పాన్‌మసాలా, మత్తుపానీయాలు అమ్మితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదుపుతప్పి ఆటోబోల్తా

మార్కాపురం రూరల్: మార్కాపురం నుంచి రాయవరం వైపు వెళ్తున్న ఆటో సెయింటాన్స్ స్కూల్ వద్దకు రాగానే గేదెలు అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కావడంతో 108లో జిల్లా వైద్యశాలకు తరలించారు.

వ్యాపారిపై హత్యాయత్నం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని బ్రిటన్ రోడ్డులో నివాసం ఉంటున్న ఇనుప కొట్టు వ్యాపారి ప్రభాకర్‌పై జీడి పప్పు వ్యాపారం చేసే సూరే మల్లికార్జున హత్యాయత్నం చేశాడు. ప్రభాకర్ కుటుంబ సభ్యులు 5 రోజుల నుంచి ఊరెళ్లడంతో ఒక్కడే ఇంట్లో ఉంటున్నాడు. ప్రభాకర్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో మల్లికార్జున ఇంట్లోకి ప్రవేశించి దిండు ముఖానికి అడ్డం పెట్టి చంపేందుకు యత్నించాడు. కేకలు వేయడంతో ఇంటి పక్క వారు వచ్చి మల్లికార్జునను పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెనుగులాటలో వారిరువురికీ స్వల్ప గాయాలవడంతో ఇద్దరినీ ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. హత్యాయత్నానికి కారణాలు వారు చెప్పడం లేదని స్థానిక ఎస్ఐ మహేష్ తెలిపారు.

ఉత్సాహంగా ప్రకాశం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు


బహుమతి అందిస్తున్న చాంద్‌బాషా, ఉత్తమ్‌కుమార్

మార్కాపురం టౌన్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకాశం క్రికెట్ లీగ్ పోటీలు 7వ రోజైన శనివారం ఉత్సాహంగా జరిగాయి. స్థానిక ఎస్‌వీకేపీ కళాశాలలో మొత్తం 3 మ్యాచ్‌లు జరిగాయి. మొదట ఎస్టేట్ లెవన్-జేఎస్‌పీఎల్ జట్ల మధ్య పోటీలో ఎస్టేట్ జట్టు 28 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండో మ్యాచ్ వివేకానంద లెవన్-శశి లెవన్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో శశి లెవన్స్ జట్టు ఆరు వికెట్ల తేడాతో వివేకానంద లెవన్స్‌పై గెలుపొందింది. మూడో మ్యాచ్‌లో చిన్న మసీదు లెవెన్స్-గొల్లపల్లి యూత్ మధ్య జరిగిన పోటీల్లో చిన్న మసీదు జట్టు 41 పరుగుల తేడాతో గెలుపొందింది. చిన్న మసీదు జట్టు 8 వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేయగా గొల్లపల్లి యూత్ 8 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 24 పరుగులు చేసింది. విజేతలకు వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జులు చాంద్‌బాషా, ఉత్తమ్‌కుమార్ బహుమతులు అందించారు.